

2,3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలోని ప్రతి పోలింగ్ స్టేషన్లో వచ్చేనెల రెండు, మూడు తేదీల్లో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సంబంధిత అధికారులకు, రాజకీయ పక్షాల ప్రతినిధులకు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సూచించారు. కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశ మందిరంలో బుధవారం ఓటరు నమోదు, ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పక్షాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఓటుహక్కు ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

వాయు'గండం'..!

వాతావరణ మార్పులతో వరి రైతుల్లో ఆందోళన
ముమ్మరంగా ఖరీఫ్ మాసూళ్లు
ప్రస్తుతం వర్షాలు కురిస్తే రైతులకు తీవ్ర నష్టమే
తేమశాతం సడలించి ధాన్యం కొంటేనే రైతులకు ఉపశమనం
కరువు కారణంగా మెట్టలో వేలాది ఎకరాల్లో దెబ్బతిన్న పంట

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఖరీఫ్ పంట చేతికొచ్చే సమయంలో వాయుగుండం హెచ్చరికలతో రెండు జిల్లాల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వర్షం కురిస్తే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారినట్లు వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. వాయుగుండం ప్రభావంతో గాలులు, వర్షాలు కురవనున్నట్లు ప్రకటించింది. దీంతో రైతులకు కంటి మీద కునుకు లేకుండాపోయింది. ఖరీఫ్‌లో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు నాలుగు లక్షలకుపైగా ఎకరాల్లో వరి సాగు చేశారు. వర్షాకాలం నాలుగు నెలల్లో మూడు నెలలు వర్షపాతం లోటు ఏర్పడింది. దీంతో మెట్ట ప్రాంతంలోని చింతలపూడి, బుట్టాయగూడెం, కామవరపుకోట, చాట్రాయి వంటి మండలాల్లో 12 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో ఖరీఫ్ పంట దెబ్బతింది. దీంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు. ప్రభుత్వం కరువు మండలాలుగా కూడా ప్రకటించలేదు. దీంతో పంటలు దెబ్బతిన్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ ఏడాది వర్షాలు సరిగా కురవకపోవడంతో డెల్టా రైతాంగం సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్నో కష్టాలకోర్చి పంటను కాపాడుకున్నారు. తీరా పంట చేతికొచ్చే తరుణంలో వాయుగుండం హెచ్చరికలు రైతులను నిలువెల్లా వణికిస్తున్నాయి. రెండు జిల్లాల్లో ఖరీఫ్ మాసూళ్లు ప్రారంభమయ్యాయి. ఏలూరు జిల్లాలో ఉంగుటూరు, భీమడోలు, దెందులూరు, పెదపాడు వంటి మండలాల్లో ఖరీఫ్ కోతలు పెద్దఎత్తున సాగుతున్నాయి. పశ్చిమలో తాడేపల్లిగూడెం వంటి పలు మండలాల్లో రైతులు ఖరీఫ్ మాసూళ్లు చేస్తున్నారు. కోత యంత్రాలతో మాసూళ్లు చేయడంతో ధాన్యం ఆరబెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. అల్పపీడన ప్రభావంతో గడిచిన రెండు, మూడు రోజులుగా వాతావరణంలో విపరీతమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ఆకాశం మేఘావృతమై చలిగాలులు ఎక్కువగా వీస్తున్నాయి. పట్టపగలు సైతం చీకట్లు కమ్ముకున్నట్లు ఉంటుంది. దీంతో కోత కోసి ధాన్యం ఆరబెట్టే పరిస్థితి లేకుండాపోయింది. 17 శాతం తేమ ఉంటేనే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు చెబుతున్నారు. దీంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించే పరిస్థితి లేకుండాపోయింది. దీంతో రైతులు అయినకాడికి దళారులకు అమ్ముకుంటున్న పరిస్థితి ఉంది. ఇప్పటికే ఎకరాకు రూ.30 వేలకుపైగా రైతులు పెట్టుబడులు పెట్టారు. ఖరీఫ్‌లో పంట బాగా పండిందని, దిగుబడి ఆశాజనకంగా వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. ఈ తరుణంలో వాయుగుండం హెచ్చరికలతో రైతులకు ఏం చేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. వర్షాలు కురిస్తే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది. తేమ నిబంధనలు సడలించి వేగంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేస్తే రైతులకు కొంత ఊరట లభించే అవకాశం ఉంది. అయితే ప్రభుత్వం అటువైపు ఏమాత్రం ఆలోచించని పరిస్థితి ఉంది. దీంతో కోత కోయాలా, వద్దా అనే డైలమాలో రైతులు నలిగిపోతున్నారు. కోత కోయకపోతే గాలులకు నేలకొరిగి ఇంకా ఎక్కువ నష్టం వస్తుందని అన్నదాత భయపడుతున్నాడు. కోత కోస్తే ధాన్యం ఆరబెట్టే పరిస్థితి లేదని ఆవేదనకు గురవుతున్నాడు. గత రబీ సీజన్‌లో వర్షాలు పడటంతో జిల్లాలోని రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ధాన్యం విక్రయించేందుకు నానా యాతన పడ్డారు. వాయుగుండం ప్రభావం నుంచి రైతులు గట్టెక్కుతారో లేదో చూడాల్సి ఉంది.

ధాన్యం ఆరబెడుతున్న రైతు

సిపిఎం రక్షణభేరికి తరలిన జనం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

దేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, సమగ్ర అభివృద్ధికి సిపిఎం ప్రజా రక్షణభేరి చేపట్టిందని పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. బుధవారం విజయవాడలో జరిగిన బహిరంగ సభకు ఏలూరు నుండి బయలుదేరిన వాహనాలను రవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ ఏలూరు కార్యదర్శి పి.కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రవి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రాభివృద్ధికి కాకుండా, తమ అవినీతి కేసుల నుండి బయటపడేందుకు బిజెపికి సాగిలపడుతున్నాయన్నారు. దీంతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, విభజన హామీల అమలు, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు విడుదల ఇలా అనేక అంశాల్లో మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.సోమయ్య, పి.ఆదిశేషు, ఎ.శ్యామలారాణి, వి.సాయిబాబు, ప్రసాద్, గోపి, మావూరి శ్రీనివాసరావు, ఇస్మాక్, కట్ట సత్యనారాయణ పాల్గొన్నారు.

చింతలపూడి : విజయవాడ ప్రజారక్షణ భేరి సభకు మండలం నుండి సిఐటియు ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ వాహనాలను సిఐటియు మండల అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ రామిశెట్టి సత్యనారాయణ, అంగన్వాడీలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పోలవరం : సిపిఎం ప్రజా రక్షణ భేరి బహిరంగ సభకు మండలం నుంచి 200 మంది తరలివెళ్లారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గుడెల్లి వెంకట్రావు మాట్లాడారు. సభకు వెళ్లినవారిలో బొరగం భూచంద్రరావు, సముద్రాల సాయికృష్ణ, ప్రాజెక్టు కార్యదర్శి పిఎల్ఎస్.కుమారి, అంగన్వాడీలు, హెల్పర్లు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కలిదిండి: మండలంలోని నలుమూలల ప్రజారక్షణ భేరి సభకు వివిధ వాహనాల్లో ప్రజలు తరలివెళ్లారు. పెదలంక, తాడినాడ, కలిదిండి, కోరుకొల్లు గ్రామాల నుండి సిపిఎం మండల కార్యదర్శి శేషపు మహంకాళిరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

నూజివీడు రూరల్ : సిపిఎం ప్రజా రక్షణ భేరి బహిరంగ సభకు మండలం నుండి వాహనాల్లో కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.రాజు, ఎన్ఆర్.హనుమంతు, దుర్గారావు, వసంతరావు, నాగరాజు, పద్మాంజ పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : ప్రజా రక్షణభేరి బహిరంగ సభకు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లినట్లు పార్టీ మండలకార్యదర్శి తెల్లం దుర్గారావు తెలిపారు. వాహనాలను దుర్గారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కారం దుర్గ, నేలటూరి అప్పారావు, కొండలరావు, కల్లూరి దావీదు, గుండు గంగరాజు ఉన్నారు.

ఏలూరులో..

వేలేరుపాడులో..

కొయ్యలగూడెం : ప్రజారక్షణ భేరి మహాసభకు బయలుదేరిన వాహనాలను సిపిఎం మండల కార్యదర్శి శుక్లబోయిన రాంబాబు జెండా ఊపి ప్రారంభించారు.

భీమడోలు : సిపిఎం ప్రజా రక్షణభేరి సభకు భీమడోలు, ద్వారకాతిరుమల మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వివిధ వాహనాల్లో తరలి వెళ్లారని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.లింగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కట్ల భాగ్యారావు, నాగరాజు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : రక్షణ భేరి బహిరంగ సభకు సిపిఎం నేతలు, ప్రజా సంఘాల నాయకులు పట్టణం, మండలం నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. విజయవాడకు బయలుదేరిన వాహనాలను సిపిఎం మండల కార్యదర్శి ఎం.జీవరత్నం, జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అందుగుల ప్రభాకర్‌రావు, జి.రాంబాబు, యాగంటి సీత, జోడే సూర్యచంద్రరావు, పట్టణ కన్వీనర్ పసల సూర్యారావు, కమిటీ సభ్యులు ఎస్‌కె.సుభానీ పాల్గొన్నారు.

టి.నరసాపురం : సిపిఎం ప్రజా రక్షణ భేరి బహిరంగసభకు మండలం నుండి సిపిఎం నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు. సిపిఎం మండల కార్యదర్శి అనుమోలు మురళీ ఆధ్వర్యంలో మండలంలోని అల్లూరి సీతారామరాజునగర్, రామన్నగూడెం తదితర గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో వాహనాల్లో వెళ్లినట్లు ఆయన తెలిపారు. వెళ్లిన వారిలో మడకం కుమారి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : మండలం నుండి సిపిఎం నాయకులు, కార్యకర్తలు, గిరిజనులు పెద్దఎత్తున తరలివెళ్లారు. అంతర్వేదిగూడెం, మేరకగూడెం, చీమలవారిగూడెం, ఇప్పలపాడు, బుట్టాయగూడెం, జైనవారిగూడెం, అచ్చాయపాలెం, కంసాలకుంట, రేగులకుంట, రెడ్డిగణపవరం, నూతిరామన్నపాలెం, దొరమామిడి, ఇలా మండలంలోని 23 గ్రామాల్లోని సిపిఎం కార్యకర్తలు, అభిమానులు, గిరిజనులు 22 వాహనాల్లో విజయవాడలో జరిగే ప్రజారక్షణభేరి సభకు మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ ఆధ్వర్యంలో వివిధ వాహనాల్లో తరలివెళ్లారు.

ఏలూరు కో-ఆప్షన్ సభ్యురాలిగా తాయారు

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యురాలిగా మాజీ కార్పొరేటర్ కొంపెల్లి తాయారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ప్రకటించారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం మేయర్ అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగింది. డిప్యూటీ మాజీ మేయర్ గంపల బ్రహ్మావతి వ్యక్తిగత కారణాల వల్ల కో-ఆప్షన్ సభ్యురాలిగా రాజీనామా చేయడంతో ఖాళీ అయిన స్థానానికి మాజీ కార్పొరేటర్ కొంపెల్లి తాయారు ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. తాయారు పేరును 34వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రంశెట్టి సుమన్ ప్రతిపాదించగా 16వ డివిజన్ కార్పొరేటర్ జుజ్జవరపు విజయనిర్మల బలపరచడంతో ఆమె ఎన్నిక ఏకగ్రీవమైంది. పెదబాబు, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూక ఎయి సుధీర్‌బాబు మాట్లాడుతూ మాజీ డిప్యూటీ సీఎం, ఎంఎల్ఎ ఆళ్ల నాని సహకారంతో ఎన్నికైన తాయారు నగర అభివృద్ధికి మంచి సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు.

తాయారుకు ఎన్నికపత్రం అందిస్తున్న మేయర్


రక్త మార్పిడిని పరిశీలిస్తున్న వైద్యాధికారులు

తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు ప్రభుత్వాసుపత్రిలోని రెడ్‌క్రాస్ తలసేమియా భవనంలో పదిమంది తల సేమియా చిన్నారులకు రక్తమార్పిడి నిర్వహించామని జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రక్త మార్పిడి సమయంలో ఎలాంటి ప్రతి చర్యలూ సంభవించకుండా ప్రత్యేకమైన ఫిల్టర్ సెట్‌ల ద్వారా రక్తమార్పిడి చేస్తున్నామన్నారు. ఇవి ఖర్చుతో కూడిన్నాయని, దాతలు స్పందించి ఫిల్టర్ సెట్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. తల సేమియా చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులకు 30 మందికి ఉచిత భోజనం ఏర్పాటు చేసిన దాత గుత్తా అంజు వెంకట సాయి మనోజ్‌కు అభినందనలు తెలిపారు.

చిన్నారిని దత్తత ఇస్తున్న కలెక్టర్ ప్రసన్నవెంకటేష్

తిరుపతి దంపతులకు చిన్నారి దత్తత

ప్రజాశక్తి - ఏలూరు

దత్తత తీసుకున్న తల్లిదండ్రులు బేబీ మౌనికను బాగా చదివించి మంచి భవిష్యత్ కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ హితవు పలికారు. ఏలూరు శిశు గృహంలో ఉన్న ఐదు నెలల వయస్సున్న మౌనికను స్థానిక కలెక్టరేట్‌లో బుధవారం సాయంత్రం తిరుపతికి చెందిన సి.రామసుబ్బారాయుడు, చంద్రకళ దంపతులకు జిల్లా మేజిస్ట్రేట్, జిల్లా కలెక్టర్, జిల్లా దత్తత అధికారి సమక్షంలో దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.

జెడ్‌పి సర్వసభ్య సమావేశం వాయిదా

ప్రజాశక్తి - ఏలూరు

ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి నిర్వహించాల్సిన ఉమ్మడి జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం 18వ తేదీ మధ్యాహ్నానికి వాయిదా పడినట్లు జెడ్‌పి సిఇఒ కార్యాలయం తెలిపింది. 17వ తేదీన సిఎం జగన్ నూజివీడు పర్యటన ఉన్న నేపథ్యంలో సమావేశం వాయిదా పడిందని, గౌరవ సభ్యులు, అధికారులు అందరూ ఈ మార్పును గమనించి సమావేశానికి హాజరుకావాలని పేర్కొంది.

అభివృద్ధి పనులకు దాతల సహకారం అవసరం : కలెక్టర్

ప్రజాశక్తి - కైకలూరు టౌన్

ప్రభుత్వ అభివృద్ధి పనులకు దాతలు సహకరించాలని కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ అన్నారు. కైకలూరు తహశీల్దార్ కార్యాలయ భవనాన్ని ఎంఎల్‌సి జయమంగళ వెంకటరమణ, ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావుతో కలిసి కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 నెలల క్రితం తహశీల్దార్ కార్యాలయ సందర్శనకు వచ్చిన సందర్భంలో కార్యాలయ పరిస్థితిని శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చి భవనాన్ని పూర్తిచేసే బాధ్యత చేపట్టాలని తెలిపామని, దీనికి ఆయన వెంటనే స్పందించి దాతల సహకారంతో కార్పొరేట్ స్థాయిలో కార్యాలయాన్ని నిర్మించారన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు ప్రజలు, వివిధ సంస్థలు, దాతలు ముందుకు వచ్చి చేయూతనిస్తే మంచి భవనాలు నిర్మించివచ్చని తెలిపారు . కైకలూరులో చేపడుతున్న జగనన్న గ్రీన్ లే అవుట్ రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా నిలుస్తుందన్నారు. కొల్లేరు ప్రాంతంలో ఇండస్ట్రీలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కొల్లేరు చుట్టూ పది కిలోమీటర్ల భూమిని తీసుకోవడానికి ప్రభుత్వానికి అనుమతులు వచ్చాయని, దీనికి అనువుగా గ్రామసభలు నిర్వహిస్తున్నామని, ఈ పది కిలోమీటర్ల భూమి తగ్గించడం వల్ల ఆక్వా ఇండస్ట్రీస్, ఇతర పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడం ద్వారా పరిశ్రమల ఏర్పాటు జరిగి ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ముఖ్యంగా రాష్ట్రానికి మూలధనంలో కైకలూరు, కలిదిండి ఎక్కువ సమకూర్చుతున్నాయని, జిడిపి అభివృద్ధి కూడా అధికమని, ఇది ఇక్కడి ప్రజల, శాసన సభ్యుల కృషేనన్నారు. జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గం అభివృద్ధికి శాసనసభ్యులతో పాటు జిల్లా కలెక్టర్ ఎంతగానో తోడ్పాటునిచ్చారన్నారు. దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో ఎంఎల్‌సి, కలెక్టర్, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎస్‌కె.కాజావలి, ఎంపిపి అడవి వెంకటకృష్ణ మోహన్, సర్పంచి దానం మేరీ నవరత్నకుమారి, జెడ్‌పిటిసి సభ్యులు కూరెళ్ల బేబీ, తహశీల్దార్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

కార్యాలయం ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, కలెక్టర్

గ్రామీణుల సాధికారతకే 'శాశ్వత భూహక్కు, భూరక్ష'

స్వమిత్వ స్పెషల్ కమిషనర్ సిరి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

గ్రామీణ ప్రజల సాధికారతకు ప్రభుత్వం జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష (స్వమిత్వ) పథకాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని స్వమిత్వ స్పెషల్ కమిషనర్ సిరి అన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిపిఒ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో సిరి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. స్వమిత్వ ద్వారా జిల్లాలో 547 గ్రామాల్లో భూమి ఉన్న ప్రతిఒక్కరికీ యాజమాన్య హక్కు ధృవపత్రం అందజేస్తారన్నారు. దీనివల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని, స్థానిక స్థాయిలో ఆస్తి పత్రాల నిర్వహణ, పన్ను వసూలు, పంచాయతీ రాజ్ సంస్థల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తుందని తెలిపారు.

అలాగే ఆస్తులకు సంబంధించిన వివాదాలు పరిష్కరించబడతాయన్నారు. న్యాయ వ్యవస్థ పనిభారం తగ్గుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహిస్తుందని, చట్టబద్ధమైన ఆస్తి హక్కులు, స్వమిత్వ యాజమాన్య కార్డులను అందించడంతో ఆస్తి మార్కెట్ విలువ కూడా పెరుగుతుందని, సరైన భూమి, ఆస్తి రికార్డులు స్థానిక స్థాయిలో మెరుగైన ప్రణాళికకు తోడ్పడతాయని వివరించారు. పాఠశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, వీధి దీపాలు, రోడ్లు మొదలైన మౌలిక సదుపాయాల కల్పనకు సమర్థవంతంగా నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఆస్తుల వివరాలను సరిహద్దులతో సహా నిర్ణయిస్తారని, ప్రతి ఇంటితో పాటు రోడ్లు, చెరువులు, పార్కులు, దేవాలయాలు, అంగన్‌వాడీ, హెల్త్‌సెంటర్, పంచాయతీ కార్యాలయం వంటి అన్ని ఆస్తులను ఈ సర్వేలోకి చేర్చనున్నారని వివరించారు. సరైన డాక్యుమెంట్లు లేని కారణంగా తమ సొంత ఇళ్లపై బ్యాంకుల్లో ఆర్థిక లావాదేవీలు జరపలేకపోతున్న వారికి స్వమిత్వ ప్రాపర్టీ కార్డుల ద్వారా ఆ లోటు తీర్చాలనేది జగనన్న ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. గ్రామాల్లోని యువత ఈ కార్డులను హామీగా పెట్టి, స్వయం ఉపాధి కోసం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డివిజనల్ పంచాయతీ అధికారి సుందరి, స్వమిత్వ నోడల్ అధికారి నిఖిల్ పాల్గొన్నారు.

నేడు నారాయణపురం ఉపసర్పంచి ఎన్నిక

నాలుగో వార్డు సభ్యులు సాంబశివరావు ఎన్నిక లాంఛనమే

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం ఉపసర్పంచి ఎన్నికకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రిటర్నింగ్ అధికారి, పంచాయతీ విస్తరణాధికారి షేక్ షంషుద్దీన్ వెల్లడించారు. 2021 ఏప్రిల్ మూడో తేదీన పంచాయతీ పాలకవర్గం ఏర్పడింది. సర్పంచి పదవిని ఎస్‌సి మహిళకు కేటాయించగా దిడ్ల అలకనందాదేవి గెలుపొందారు. అనంతరం ఉపసర్పంచిగా ఎనిమిదో వార్డు సభ్యులు అడపా శ్రీనివాసరావును అప్పటి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా రెండున్నరేళ్ల పాటు, ఆ తర్వాత మిగతా రెండున్నరేళ్లు నాలుగోవార్డు సభ్యుడైన మరడ సాంబశివరావు పదవిలో ఉండేలా పరస్పర ఒప్పందం చేసుకున్నారు. ఈక్రమంలో మొదటి అభ్యర్థి పదవీకాలం పూర్తికావడంతో శ్రీనివాసరావు గతనెలలో రాజీనామా చేశారు. ఆ పదవికి తిరిగి ఎన్నిక జరిపేందుకు అధికారులు నోటిఫికేషన్ జారీచేయడంతో మళ్లీ ఉపసర్పంచి ఎన్నిక ప్రక్రియ అనివార్యమైంది.

14 మంది వార్డు సభ్యులతో ఈనెల 16వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు షంషుద్దీన్ చెప్పారు. చేతులెత్తే విధానం ద్వారా ఉప సర్పంచిని ఎన్నుకుని, అనంతరం ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు.

సాంబశివరావు

సాంబశివరావు ఎన్నిక లాంఛనమే

14 మంది వార్డు సభ్యుల్లో 10 మంది వైసిపి మద్దతుతో గెలుపొందారు. మిగిలిన నలుగురు ఇతర పార్టీల్లో ఉన్నారు. దీంతో అధికార పార్టీ నిలబెట్టిన అభ్యర్థి మరడ సాంబశివరావు ఎన్నిక లాంఛనం కానుంది.

సాంబశివరావు ఉన్నత విద్యావంతుడు. ఎంసిఎ వరకూ చదివారు. అయితే ఉద్యోగానికి వెళ్లకుండా ఉంగుటూరులో కుటుంబ సభ్యులకు చెందిన టింబర్, కర్రల కోత మిషన్ వ్యవహారాల్లో ఉంటున్నారు. కుటుంబ సభ్యులు రాజకీయంగా పలుపదవులు పొందారు. సాంబశివరావు రెండో సోదరుడు వైసిపి మండల కన్వీనర్ మరడ వెంకట మంగారావు వరుసగా మూడోసారి కొనసాగుతున్నారు. ఉంగుటూరు ఎఎంసి మాజీ ఛైర్మన్ మరడ రమావతి ఈయనకు వదిన. మేనమామ పెదిరెడ్డి గణేశ్వరరావు నారాయణపురం పంచాయతీ సర్పంచిగా గతంలో పనిచేసి వైఎస్ఆర్ కాలనీ ఏర్పాటులో కీలక భూమిక పోషించారు. రాజకీయ కుటుంబ నుంచి వచ్చిన సాంబశివరావు వార్డు సభ్యుడు స్థాయి నుంచి ఉపసర్పంచిగా నేడు బాధ్యతలు చేపట్టనుండటంతో ఆయన అనుచరులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సిఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

ఈనెల 17వ తేదీన సిఎం జగన్ నూజివీడు పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిఎం పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావు లేకుండా విధులు కేటాయించిన అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జెసి లావణ్యవేణి, డిఆర్‌ఒ వెంకటేశ్వర్లు, ఆర్‌డిఒ ఖాజావలి, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, డ్వామా పీడీ రాము, ఉప రవాణా కమిషనరు ఎస్.శాంతకుమారి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన సాగేదిలా..

17వ తేదీ ఉదయం 9.55 గంటలకు తాడేపల్లి నుండి హెలీకాప్టర్‌లో సిఎం బయలుదేరి 10.25 గంటలకు నూజివీడులో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 10.25 గంటల నుంచి 10.35 వరకూ ప్రజాప్రతినిధులతో ముచ్చటిస్తారు. 10.55 గంటలకు సభా ప్రాంగణానికి చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను సందర్శించి లబ్ధిదారులతో ఫొటోసెషన్‌లో పాల్గొంటారు. అనంతరం ఫ్రీ హోల్డింగ్ ఆఫ్ అసైన్మెంట్ ల్యాండ్ పట్టాలను, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి లబ్ధిదారులకు అందజేస్తారు. మధ్యాహ్నం 12.35 గంటలకు సభా ప్రాంగణం నుండి బయలుదేరి 12.50 గంటలకు హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 12.50 గంటల నుండి మధ్యాహ్నం 1.50 గంటల వరకు స్థానిక నాయకులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 1.55 గంటలకు హెలీప్యాడ్ నుండి బయలుదేరి తాడేపల్లి వెళతారు.

నూజివీడు టౌన్: ఈనెల 17వ తేదీన నూజివీడులో సిఎం జగన్ పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి అధికారులను ఆదేశించారు. సిఎం పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను ఎస్‌పి డి.మేరీప్రశాంతి, ఎంఎల్ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావుతో కలిసి జెసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హెలీపాడ్, సభాస్థలి వద్ద, ప్రజలకోసం చేసిన ఏర్పాట్లను జెసి పరిశీలించారు. సభాస్థలి వద్ద అధికారులతో సిఎం పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ సభకు ప్రజలు పెద్దఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున, ప్రజలకు అసౌకర్యం కలగకుండా, తొక్కిసలాట జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, విఐపి, ప్రజల వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎస్‌పి మాట్లాడుతూ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని, ముఖ్యమైన కూడళ్లవద్ద మరింత భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎంఎల్ఎ మేకా వెంకట ప్రతాప్‌అప్పారావు మాట్లాడుతూ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరవుతారని, వారికి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు. నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శరాజేంద్రన్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ఆర్‌డిఒ ఎస్ఎస్‌కె.ఖాజావలి, ఆర్అండ్‌బి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇలు జాన్ మోషే, సత్యనారాయణ, వ్యవసాయ శాఖ జెడి వై.రామకృష్ణ, డిఎస్‌పి అశోక్ కుమార్ గౌడ్, మునిసిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, వైస్‌ఛైర్మన్ పగడాల సత్యనారాయణ అధికారులు ఉన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జెసి, ఎస్‌పి



మాట్లాడుతున్న రమణశంకర్ రెడ్డి

అభ్యంతరాలుంటే తెలపండి

కొల్లేరు అభయారణ్య పరిధి విస్తరణపై వినతుల స్వీకరణ

ప్రజాశక్తి - భీమడోలు

కొల్లేరు అభయారణ్య పరిధిని ఐదో కాంటూరు సరిహద్దుల నుంచి పది కిలోమీటర్ల మేరకు విస్తరించడంపై అభ్యంతరాలుంటే ఆయా ప్రాంతప్రజలు తెలియజేయాలని అటవీ శాఖ వన్యప్రాణి సంరక్షణ శాఖ జిల్లా అధికారి రమణశంకర్‌రెడ్డి తెలిపారు. స్పష్టం చేశారు. భీమడోలు ఎంపిపి కార్యాలయ సమావేశం మందిరంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రమణశంకర్‌రెడ్డి మాట్లాడుతూ కొల్లేరు ఏకో సెన్సిటివ్ జోన్ చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. ఈ మేరకు కొల్లేరు ఐదో కాంటూరు హద్దుల నుంచి పది కిలోమీటర్ల వరకూ పరిశ్రమల స్థాపన, వ్యవసాయ దాని అనుబంధ కర్మాగారాలు ఏర్పాటు చేయటం, ఇతర అభివృద్ధి అంశాల అమలువంటివి నిషిద్ధమన్నారు. అటవీశాఖ పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని వీటిలో కొన్నింటికి అనుమతులిస్తుందన్నారు. దీనిలో భాగంగా 26 అంశాలను గుర్తించామన్నారు. ఎనిమిది అంశాలపై పూర్తిస్థాయి నిషేధం, కొన్నింటిపై పాక్షిక అంక్షలు అమల్లో ఉంటాయని వివరించారు. కొల్లేరు మూడవ కాంటూరు ప్రతిపాదనకు అనుమతులు రాలేదన్నారు. కొల్లేరు ఏకో సెన్సిటివ్ జోన్ ప్రతిపాదనను ఎంపిపి కె.రామయ్య, ఎంపిటిసి ముళ్లగిరి జాన్సన్, పలువురు ప్రముఖులు వ్యతిరేకించారు. కొల్లేరు ఆపరేషన్ వల్ల నష్టపోయిన ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. భీమడోలు సొసైటీ అధ్యక్షులు రావిపాటి సత్య శ్రీనివాస్, ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిని పది కిలోమీటర్లకు కాకుండా ఒకటి లేదా రెండు కిలోమీటర్లకు పరిమితం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏలూరుకు చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనుబాబు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ క్రికెట్ పోటీలకు కృష్ణతేజ ఎంపిక

ప్రజాశక్తి - భీమడోలు

శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బిఎస్‌సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న పోలసానిపల్లి గ్రామానికి చెందిన ఎ.మోహనసాయి కృష్ణతేజ తెలంగాణ ప్రో క్రికెట్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్-19 విభాగంలో కనబరిచిన ప్రతిభ ఆధారంగా సౌత్‌జోన్ క్రికెట్ పోటీలలో పాల్గొనే అర్హత సాధించారని కళాశాల ప్రధాన ఆచార్యులు బొమ్మ రవికుమార్ తెలిపారు. ఈనెల 22, 23 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించే జాతీయస్థాయి క్రికెట్ క్రీడాకారుల ఎంపిక పోటీల్లో ఆల్ రౌండర్ హోదాలో పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు.

పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

బుట్టాయగూడెం : గిరిజన ఆశ్రమ పాఠశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, హస్టల్స్, స్కూల్స్‌లో సౌకర్యాలు కల్పించాలని పివైఎల్, పిడిఎస్‌యు నాయకులు తెలిపారు. ఈమేరకు బుధవారం ఆ సంఘాల నాయకులు తగరం బాబూరావు, కట్టం నాగేశ్వరావు ఐటిడిఎ కోటా రామచంద్రపురంలో ఎంఎల్ఎ తెల్లం బాలరాజు, కెఆర్ పురం ఐటిడిఎ పిఒ ఎం.సూర్య తేజని కలిసి వినతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమరం నాగార్జున, గురుగుంట్ల బాబూరావు, పూజెం రాములు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి తాగునీటి సమస్య

బుట్టాయగూడెం : తాగునీటి సమస్యలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని సమస్యను పూర్తిగా నిర్మూలించాలని, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లానని పోలవరం ఎంఎల్ఎ తెల్లం బాలరాజు తెలిపారు. దుద్దుకూరులో బుధవారం వాటర్ ట్యాంక్‌కి శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలకు 46 ట్యాంక్‌లు, 170 వాటర్ ట్యాంక్‌లను మంజూరు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ఎ, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

ఎక్కువ మార్కులు వచ్చేందుకు కృషి

ఉంగుటూరు: ఇంటర్మీడియట్ విద్యార్థులకు గత ఏడాది కంటే ఎక్కువ మార్కులు వచ్చేలా ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నామని నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామచంద్రరావు, పి.వెంకటేశ్వరావు, జ్యోత్స్నాదేవి పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక మాసోత్సవాలు

జంగారెడ్డిగూడెం: మండలంలోని గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న కార్తీక మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం ఆలయ ప్రాంగణంలో లక్ష చామంతి పుష్పంతో ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమం యాత్రికులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ఆగిరిపల్లి: అగ్ని ప్రమాద బాధితులకు అట్లూరి ఛారిటబుల్ ట్రస్టు ఎల్లప్పుడూ అండగా వుంటుందని అట్లూరి ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ అట్లూరి వెంకట రవీంద్ర అన్నారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన కాగితాల రామయ్యకు ఆయన ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సూరేపల్లిలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ముసునూరు : రాష్ట్రంలో ప్రశ్నించే వారిపై అక్రమంగా కేసులు పెట్టడం, వైసిపి నైజమని మాజీ ఎంఎల్ఎ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం సూరేపల్లి గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్దె రఘుబాబు, కొల్లి గంగారావ్, కందుల పిచ్చయ్య పాల్గొన్నారు.

పారిజాతగిరికి ప్రసాద తయారీ మిషన్లు బహూకరణ

జంగారెడ్డిగూడెం : స్థానిక గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రసాదాల తయారీకి బుట్టాయగూడెంకు చెందిన కరాటం రాజగోపాల్, గీత దంపతులు మిషన్లు అందజేశారని ఆలయ కార్య నిర్వహణ అధికారి మాణిక్యాల రాంబాబు తెలిపారు.

పల్లెల్లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

ఉంగుటూరు : పల్లెల్లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని జనంలోకి జనసేన కార్యక్రమంలో ఉంగుటూరు నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జి పత్సమట్ల ధర్మరాజు తెలిపారు. బుధవారం వివి పురం గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

చేబ్రోలులో రూ.63 కోట్లతో అభివృద్ధి పనులు

ఉంగుటూరు : చేబ్రోలులో ఈ నాలుగున్నర కాలంలో రూ.63 కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేశామని వైసిపి మండల కన్వీనర్ మంగారావు అన్నారు. వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ముత్తా బుజ్జి, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు వైసిపి సాయం

ముదినేపల్లి : ముదినేపల్లి శివారు అన్నవరంలో ఇల్లు దగ్ధమైన ఈడే నాంచారమ్మకు ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ, మండల అధ్యక్షులు మొట్రూ ఏసుబాబు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి సహకారం అభినందనీయం

మండవల్లి : స్థానిక బిసి కాలనీలో నిర్మిస్తున్న పరిశుద్ధ ప్రార్థనా మందిరానికి బిసి సంక్షేమ సంఘం నాయకులు వీర శివాజీ రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. పాస్టర్ జాన్ బెన్నీ శివాజీకి కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పథకాల పరిశీలన

ఏలూరు టౌన్ : పెదవేగి మండలంలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరును అధ్యయనం చేసేందుకు ఆరుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం మంగళవారం స్థానిక ఎంపిడిఒ గంజి మనోజ్‌తో కలిసి పలు గ్రామాల్లో పర్యటించింది. ఈ పర్యటనలో అంగన్‌వాడీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

జంగారెడ్డిగూడెం : మండలంలోని 14 రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమవుతాయని కెఆర్ పురం వ్యవసాయ శాఖ ఉప సంచాలకులు బుజ్జిబాబు తెలిపారు. గురవాయిగూడెంలో రైతు భరోసా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పోలవరం : గూటాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి సుంకర వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ దత్తి రాంబాబు పాల్గొన్నారు.

మనస్తాపంతో భర్త ఆత్మహత్య

ప్రజాశక్తి - టి.నరసాపురం

భార్య మృతితో మనస్తాపం చెందిన భర్త ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన సంఘటన మండలంలోని బొర్రంపాలెంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొర్రంపాలెం గ్రామానికి చెందిన పెనుబోతు నాగబాబు(44) భార్య అనారోగ్యంతో గత కొంతకాలం క్రితం మృతి చెందింది. అప్పటి నుండి ఒంటరి తనాన్ని భరించలేక మద్యానికి బానిసై మనస్తాపంతో మంగళవారం అర్ధరాత్రి తన ఇంటిలోనే కండువాతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని బావ నాగరాజు ఫిర్యాదుతో ఎస్ఐ బి.సురేంద్ర కుమార్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

యువకుడిపై కేసు

ప్రజాశక్తి - ఏలూరుస్పోర్ట్స్

భీమడోలుకు చెందిన వివాహితను పెదలింగంపాడుకు చెందిన కోనా మహేష్ దూరపు బంధువుగా పరిచయం పెంచుకుని ఆమె వద్ద నుంచి బంగారం, డబ్బులను తీసుకుని వాటిని ఇస్తానంటూ ఒక లాడ్జికి రమ్మని అత్యాచారానికి పాల్పడ్డాడు. వివాహిత ఫిర్యాదు మేరకు సిఐ ఎస్.రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
గ్లేవియర్ నగర్ బ్రాంచ్ (కోడ్ నెం.1547)
గ్లేవియర్ నగర్, ఏలూరు-534007, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్
☎ (08812) 231009/251009, ఇ-మెయిల్: iob1547@iob.in

(అపెండెక్ - IV) రూల్ నెం.8(1) స్థిరాస్తి కొరకు తేది : 10.11.2023

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీతలు/ తనఖాదారులు : (1) శ్రీ చెంపటి రామరాజు, s/o సిహెచ్. నరసింహరాజు,** డోరు నెం.10-7, కొవ్వలి గ్రామం, దెందులూరు మండలం, ఏలూరు జిల్లా, పిన్-534 432 మరియు **(2) శ్రీ చెంపటి రామకృష్ణంరాజు s/o.శ్రీ చెంపటి రామరాజు,** డోరు నెం.10-7, కొవ్వలి గ్రామం, దెందులూరు మండలం, ఏలూరు జిల్లా, పిన్-534 432 (తనఖాదారు) వారు తేదీ : 24.04.2023 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.74,80,437/- (అక్షరాలా డెబ్బై నాలుగు లక్షల ఎనభై వేల నాలుగు వందల ముప్పై ఏడు రూపాయలు)** + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు సదరు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.24.04.2023న** డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్ము చెల్లించుటలో విఫలమై నందున, దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని తేది : **10.11.2023న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా ఋణగ్రహీతలు చెల్లించవలసిన బకాయి మొత్తం తేది : 24.04.2023 నాటి **రూ.74,80,437/-లు+** తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఋణగ్రహీతలు చెల్లించవలసిన బకాయి **మొత్తం స్వాధీనత నోటీసు తేది నాటికి రూ.80,58,766.70+** తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** వారికి ఛార్జీకి లోబడి ఉంటాయి.

సెక్షన్13, సబ్-సెక్షన్(8) చట్టప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు : (1) శ్రీ చెంపటి రామరాజు s/o. నరసింహరాజు పేరున గల ఆస్తి : ఏలూరు జిల్లా, వట్లూరు సబ్-డి, పెదపాడు మండలం, వట్లూరు గ్రామ పంచాయితీ, వట్లూరు గ్రామం, ఆర్.యస్.నెం.188లో 201.6.0 చదరపు గజాలలో ఉన్న ఖాళీ స్థలం.
తూర్పు : పిల్లి మల్లిఖార్జునరావు గారి ఆస్తి అ.33.0లు, దక్షిణం : టి.ప్రసాద్ గారు ఇతరులకు విక్రయించిన ఆస్తి అ.55.0లు, పడమర : 24 అడుగులు వెడల్పున గల రోడ్డు అ.33.0లు, ఉత్తరం : యీ సర్వే నెంబరులో పిల్లి నాగ అనూష గారి తాలూకు ఆస్తి అ.55.0లు
(2) శ్రీ చెంపటి రామరాజు s/o. నరసింహరాజు పేరున గల ఆస్తి : ఏలూరు జిల్లా, భీమడోలు సబ్-డి, భీమడోలుమండలం, పూళ్ళ గ్రామ పంచాయితీ, ఎమ్.ఎమ్.పురం గ్రామం, ఆర్.యస్.నెం.1364/1లో య.4-76ట్లు చేపల చెరువు భూమి : తూర్పు : ఇరిగేషన్ ఛానల్, దక్షిణం : ఇరిగేషన్ ఛానల్, పడమర : ఇరిగేషన్ ఛానల్, ఉత్తరం : దేవుని మాన్యం.
(3) శ్రీ చెంపటి రామకృష్ణంరాజు s/o. రామరాజు పేరున గల ఆస్తి : ఏలూరు జిల్లా, భీమడోలు సబ్-డి, భీమడోలుమండలం, పూళ్ళ గ్రామ పంచాయితీ, ఎమ్.ఎమ్.పురం గ్రామం, ఆర్.యస్.నెం.1326లో య.2-10ట్లు చేపల చెరువు భూమి : తూర్పు : ఇరిగేషన్ ఛానల్, దక్షిణం : చెంపటి రామకృష్ణంరాజు గారి భూమి, పడమర : వెంకటేశు గారి భూమి, ఉత్తరం : చెంపటి రామకృష్ణంరాజు గారి భూమి.

తేది : 10.11.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఏలూరు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

'గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు'

చాట్రాయి : గ్రంథాలయంలోని పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతిఒక్కరూ గ్రంథాలయంలోని పుస్తకాలను అధ్యయనం చేసి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖాధికారి. విఎస్‌వి.బ్రహ్మాచారి తెలిపారు. గ్రంథాలయ శాఖ కార్యాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ బి.మణికంఠ పాల్గొన్నారు.

చింతలపూడి : విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన ఉండాలని, పుస్తకాలు చదవటం వల్ల విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని చింతలపూడి ఎంపిపి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఛైర్మన్ మిర్యాల దిలీప్ పాల్గొన్నారు.

ముదినేపల్లి : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండోరోజు బుధవారం స్వతంత్ర సమరయోధులకు సంబంధించిన పుస్తకాలతో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో స్థానిక ఇండో సాక్సన్, సహాయమాత, లిటిల్ ఫ్లవర్స్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : స్థానిక శాఖ గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పులి దుర్గారావు పాల్గొన్నారు.

మండవల్లి : విద్యార్థి దశ నుండే పుస్తక పట్టణాన్ని విధిగా అలవాటు చేసుకోవాలని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహణాలు షేక్ పరివీణా పాల్గొన్నారు.

టి.నరసాపురం: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని మండల విద్యా శాఖాధికారి టి.రామ్మూర్తి అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో రెండవ రోజు ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకులు ఆర్.కిషోర్ పాల్గొన్నారు.

భీమడోలు: మండలంలోని పూళ్ల, గుండుగొలను శాఖ గ్రంథాలయాల్లో రెండో రోజు పుస్తక ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా భీమడోలు ఎస్ఐ జావా సురేష్ డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కలిదిండి : గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఎంఇఒ ప్రభాకర్ ప్రారంభించారు. గ్రంథాలయాధికారి జె.రమేష్ పాల్గొన్నారు.

బాలల హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

ఏలూరు టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం బాలల హక్కులను కాపాడటానికి అనేక చట్టాలను, కార్యక్రమాలని అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా పెదవేగి మండలం ఎస్ఎంసి స్కూల్, కూచిపూడి ప్రభుత్వ పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఒ నాగరాజు, ఎంఇఒ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజనందినికి సన్మానం

ఏలూరు టౌన్ : ఏలూరు సెయింట్ థెరిస్సా బాలికోన్నత పాఠశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో బంగారు పతకం సాధించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన జి.రాజనందినిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రెవ.సునీలా రాణి పాల్గొన్నారు.

పలుచోట్ల 'వై ఎపి నీడ్స్ జగన్'

టి.నరసాపురం : గట్టుగూడెం గ్రామంలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయనున్నట్లు ఎంఎల్ఎ తెల్లం బాలరాజు తెలిపారు. అనంతరం మర్రిగూడెంలో 'వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు ఉన్నారు.

చింతలపూడి : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగన్ సిఎంగా కొనసాగాలని వైసిపి ఎంపిపి బి.రాంబాబు అన్నారు. బోయగూడెం నాలుగవ సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ నిమ్మగడ్డ దుర్గారావు పాల్గొన్నారు.

ఐటిడిఎలో 'జాతీయ గౌరవ్ దివాస్'

బుట్టాయగూడెం : భారత ప్రభుత్వం నవంబర్ 15 నుంచి 26 వరకు జాతీయ గౌరవ్ దివాస్‌గా ప్రకటించిన నేపథ్యంలో ఐటిడిఎకె ఆర్ పురంలో కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలవరం పోలవరం ఎంఎల్ఎ తెల్లం బాలరాజు, ఐటిడిఎ పిఒ సూర్య తేజ పాల్గొన్నారు.

దిశయాప్ వినియోగించుకోవాలి

భీమడోలు : దిశయాప్ సేవలు వినియోగించుకోవాలని భీమడోలు ఎస్ఐ చావా సురేష్ కోరారు. దిశయాప్‌పై అవగాహన కల్పించేందుకు మండల వ్యాప్తంగా బుధవారం మెగా క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముదినేపల్లి : బుధవారం ఎస్ఐ డి.వెంకట్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దిశ యాప్‌పై యువకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ పద్మజ, పోలీసులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రజాదరణ

జంగారెడ్డిగూడెం : ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలతో జగన్ ప్రజాదరణ పొందుతున్నారని ఎంఎల్ఎ ఉన్నమట్ల ఎలిజా అన్నారు. బుధవారం 22వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయనతో పాటు మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి పాల్గొన్నారు.

15 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

జంగారెడ్డిగూడెం : విద్యుత్‌లో ఓల్టేజీ సమస్య పరిష్కారానికి 15 నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు అయ్యాయని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు.సుబ్బారావు తెలిపారు. సుమారు రూ.కోటి విలువైన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

పేరు మార్పు

పశ్చిమగోదావరి జిల్లా, ఇరగవరం మండలం, పేకేరు గ్రామానికి చెందిన కలిశెట్టి లక్ష్మణరావు పాస్‌పోర్టు నెం. **V8726931** లో పేరు తప్పు పడినది. **KALISETTI LAKSHMANA RAO** బదులు **KALISETTI LASHMAN RAO** అని పడినది గమనించగలరు.

అడ్రస్:
కలిశెట్టి లక్ష్మణరావు
S/o. దుర్గారావు
డోర్ నెంబర్: 4-42బి, శ్రీరామ నగర్
పేకేరు గ్రామం, ఇరగవరం మండలం
పశ్చిమగోదావరి జిల్లా - 534320
సెల్: 96667 16393

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 594/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Arepalli Udaya Lakshmi and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. ఆరేపల్లి ఉదయలక్ష్మి, W/o. కృష్ణ రామ మోహనరావు, హిందువు, స్త్రీ, 55 సంllలు, డో.నెం. 25-6/1బి, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. వేముల వెంకటలక్ష్మి, W/o. వర్ధనరావు, హిందువు, స్త్రీ, 50 సంllలు, బి.సి. ట్యాంకు వీధి, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు ఆదేశముల ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

T.RAMA DEVI
Advocate, Tanuku-534211

In the Court of tha Ist Additional Junior Civil Judge, Tanuku
O.S. No. 334/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Vemula Rajya Lakshmi and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. వేముల రాజ్యలక్ష్మి, W/o. కృష్ణమూర్తి, హిందువు, స్త్రీ, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. వేముల సుబ్బలక్ష్మి, W/o. చిరంజీవి, హిందువు, స్త్రీ, బి.సి. ట్యాంకు వీధి, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా, మీరు **ది. 17-11-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనలవసినదిగాను, అట్లు కాని యెడల మీ పై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku-534211

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 591/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Thonta Parvathi and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. తొంట పార్వతి, W/o. నాగేశ్వరరావు, హిందువు, స్త్రీ, 50 సంllలు, డో.నెం. 22-5-6, పాలకొల్లు.
2. వేముల యర్రియ్య, S/o. సూరన్న, హిందువు, పురుషుడు, 55 సంllలు, డో.నెం. 10-22/1, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు ఆదేశముల ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

T.RAMA DEVI
Advocate, Tanuku-534211

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 561/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Tanuku
AND
Defendants:
Arepalli Suseela and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. ఆరేపల్లి సుశీల, W/o. ప్రకాశరావు, హిందువు, స్త్రీ, 44 సంllలు, డో.నెం. 3-78, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. పీతాని వరలక్ష్మి, W/o. సత్యనారాయణ, హిందువు, స్త్రీ, 38 సంllలు, డో.నెం. 21-8-11/ఎ, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు ఆదేశముల ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku-534211

ప్రకటన
మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
O.S.No.361/2014

Between:
వాది: సత్తి షర్మిలా రాణి, మైనర్ గార్డియన్, తల్లి పుష్పావతి
మరియు
ప్రతివాదులు: సత్తి శ్రీనివాసరెడ్డి వగైరా
6వ ప్రతివాది: కర్రి తనుజా, W/o. గోపాలకృష్ణ రెడ్డి, D.No.2-112, నత్త రామేశ్వరం, పెనుమంట్ర మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534124.
7వ ప్రతివాది: సత్తి లక్ష్మి, W/o. గంగిరెడ్డి, D.No.3-3, జుత్తిగ, పెనుమంట్ర మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534124.
8వ ప్రతివాది: వెలగల వెంకటలక్ష్మి, W/o. వీర వెంకటరెడ్డి, పెంటపాడు, పెంటపాడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534166.

పై నెంబరు దావా గ్రంధమునందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీకు ఎన్నిసార్లు దావాలో సమన్లు పంపించిననూ అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా నోటిస్లు అమలు నిమ్మిత్తము **ది. 28-11-2023 సం॥రం తేదీనకు వాయిదా వేసినారు. ఆరోజు ఉదయము గం॥ 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చు కోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

//BY ORDER//
కొండూరి అనంత పద్మనాభం,
ఇందుకూరి వెంకట నరసింహరాజు,
వాది తరపు న్యాయవాదులు, తణుకు
ది. 14-11-2023 సెల్:948193227

In the Court of the Hon'ble VIIth Addl. District Judge Cum Family Court, Eluru
M.V.O.P. 305/2021

Between:
Dasari Ramana ***...Petitioner***
AND
Nalla Prabhakar and Others
...Respondents

Respondent-1:
Nalla Prabhakar, S/o. Ganesh, R/o. 30-10-21, Western Street, Eluru, W.G.Dist.,
Respondent-2:
Jamavula Sudhakar, S/o. Chalapathi Rao, R/o. 3C-17-1017, Padamara Street, Eluru, W.G.Dist.,

పై నెంబర్ M.V.O.P. లో రెస్పాండెంట్స్ 1 మరియు 2 అయిన మీరు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు ఎన్నిసార్లు పంపినా మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు వాదన నిమిత్తం **ది. 27-11-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

బి.వి.కృష్ణారెడ్డి, అడ్వకేట్
ఏలూరు, సెల్: 9848689999

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.ఏ. నెం. 125/2022 ఇన్
ఈ.పి. నెం. 48/2018 ఇన్
ఓ.ఎస్. నెం. 8/2011

బిట్వీన్:
నున్న వెంకట శ్రీదేవి **-డి.హెచ్.ఆర్**
మరియు
1. గుణ్ణం భాగ్యలక్ష్మి (డైడ్) **-జె.డి.ఆర్**

ప్రపోజ్డు పార్టీలు:
1) పువ్వాడ సత్యనారాయణ, వేల్పూరు గ్రామం.
2) పువ్వాడ సురేష్, తండ్రి: సత్యనారాయణ, వేల్పూరు గ్రామం.

డి.హెచ్.ఆర్. తరుపున దాఖలు చేసిన పేపరు ప్రకటన

పై నెంబరు వారెంట్ గ్రంధంలో జె.డి.ఆర్. (ప్రపోజ్డు పార్టీలు) అయిన మీకు పై పిటీషన్‌లో నోటీసులు శ్రీ కోర్టు ద్వారా మరియు రిజిస్టర్డు పోస్టు ద్వాఅ పలుమార్లు పంపించిననూ అవి మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 24-11-2023వ సం॥రం తేదీన ఉదయం 10.30 గం॥ ని॥లకు** హాజరు కావలెను. మీరు స్వయంగా కానీ, మీ తరపు ప్లీడరు గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియ పర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు అని మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇవటూరి కిషోర్
తణుకు డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్
తేది:12-11-2023 సెల్: 9848544550

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 363/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Midde Bhanumathi and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. మిద్దే భానుమతి, W/o. నాగేంద్రప్రసాద్, హిందువు, స్త్రీ, కంతేరు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం.
2. కట్టా పద్మావతి, W/o. వెంకటేశ్వరరావు, హిందువు, స్త్రీ, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు ఆదేశముల ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku-534211

మహారాజశ్రీ ఏలూరు IInd Addl. District Judge, Eluru, W.G.Dt.,
M.V.O.P. No. 475/2022

Between:
Kurcheela Hanumantha Rao ***...Petitioner***
AND
Tanagala Shiva Sanar & Others
...Respondents

1st Respondent: Tanagala Shiva Sankar, S/o. Venkateswara Rao, Hindu, Male, age 29 years, Driver of Tipper Lorry bearing No. AP 37 - TA - 1314, Ramalayam Veedhi, Aswaraopeta Village & Mandal, Badradri Kothagudem District, Telangana State.

2nd Respondent: Yellamelli Hari Krishna, S/o. Kondayya, Hindu, Male, Owner of Tipper Lorry bearing No. AP 37 - TA - 1314, Door No. 2-83/1, Arundhathi Street, Undrajavaram, West Godavari District, A.P.

పై నెంబరు 1వ రెస్పాండెంటు, 2వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నోటీసు పంపినా అమలు జరగనందున ఈ పబ్లికేషన్ ద్వారా కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేయుచున్నారు. **కావున 16-11-2023న** మీరు గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వాఇ ఎదుట స్వయంగా హాజరై సమాధానం తెలుపుకొనగలరు. అట్లు జరగని యెడల మీ పరోక్షమున తీర్మానం జరుపబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గాడిల్లి ఉగ్రనరశింహారావు, BA, BL
గాడిల్లి ఎల్.ఎన్.ఎస్.సూర్యతేజ, B.Tech, BL
పిటీషనర్లు తరుపు అడ్వకేట్స్, ఏలూరు
ఏలూరు, 15-10-2023

In the Court of the Addl. Senior Civil Judge, Eluru
E.P. No. 33/2021
O.S. No. 257/2014

Between:
Mungara George ***...DHr***
AND
Daggumalli Deveedu Raju and Others
...JDrs

వేలం ప్రకటన

పై నెంబరు గల E.P. No. 33/2021 గ్రంధములో ఈక్రింది తెలిపిన EP Schedule దాఖల ప్రోపర్టీని శ్రీ కోర్టు వారు **ది. 4-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** వేలం వేయబడును. కావున ఆసక్తి కలవారు అనగా వేలంలో పాల్గొనదలచినవారు ఆధార్ కార్డు ఒరిజినల్ మరియు జిరాక్స్ 1/4 వంతు అమౌంట్‌తో పై తెలిపిన కోర్టు ఎదుట హాజరు కావలెను.

SCHEDULE

West Godavari District, Eluru Sub Registry, Eluru Mandal, Pydichintapadu (V), Survey No. 91, an extent of 100 sq.yards of site and RCC building therein bearing D.No. 1-105, within the following boundaries.
EAST: House site of Daggumilli Chakradhara Rao alias Chakra Rao. **NORTH:** Lane. **WEST:** House site of Daggumalli Peetraju. **SOUTH:** House site of Pallem Nagabhushanam.

DHr Value: Rs. 10,00,000-00
Amin Value: Rs. 6,00,000-00

GOTTUMUKKALA RONALD RAJU
Advocate, High Court of AP/TS
State President
United Lawyer's Front of A.P.
Eluru, Dt: 6-11-2023

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 189/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Pajjuri Himabindu and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. పజ్జూరి హిమబిందు, W/o. వెంకటేశ్వరరావు, హిందువు, స్త్రీ, 35 సంllలు, డో.నెం. 22-5-12, పాలకొల్లు.
2. వేముల సత్యవతి, W/o. ప్రసాద్, హిందువు, స్త్రీ, 50 సంllలు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు ఆదేశముల ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

T.RAMA DEVI
Advocate, Tanuku-534211

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 348/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Veligatla Venkata Lakshmi and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. వెలిగట్ల వెంకటలక్ష్మి, W/o. ప్రసాద్, హిందువు, స్త్రీ, 38 సంllలు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. పీతాని సత్యనారాయణ, S/o. గాంధీ, హిందువు, పురుషుడు, 42 సంllలు, కాజా పడమర, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు ఆదేశముల ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku-534211

మహారాజశ్రీ ఏలూరు IInd Addl. District Judge, Eluru
M.V.O.P. No. 474/2022

Between:
Kurcheela Gangaratnam ***...Petitioner***
AND
Tanagala Shiva Sanar & Others
...Respondents

1st Respondent: Tanagala Shiva Sankar, S/o. Venkateswara Rao, Hindu, Male, age 29 years, Driver of Tipper Lorry bearing No. AP 37 - TA - 1314, Ramalayam Veedhi, Aswaraopeta Village & Mandal, Badradri Kothagudem District, Telangana State.

2nd Respondent: Yellamelli Hari Krishna, S/o. Kondayya, Hindu, Male, Owner of Tipper Lorry bearing No. AP 37 - TA - 1314, Door No. 2-83/1, Arundhathi Street, Undrajavaram, West Godavari District.

పై నెంబరు 1వ రెస్పాండెంటు, 2వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నోటీసు పంపినా అమలు జరగనందున ఈ పబ్లికేషన్ ద్వారా కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేయుచున్నారు. **కావున 16-11-2023న** మీరు గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వాఇ ఎదుట స్వయంగా హాజరై సమాధానం తెలుపుకొనగలరు. అట్లు జరగని యెడల మీ పరోక్షమున తీర్మానం జరుపబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గాడిల్లి ఉగ్రనరశింహారావు, BA, BL
గాడిల్లి ఎల్.ఎన్.ఎస్.సూర్యతేజ, B.Tech, BL
పిటీషనర్లు తరుపు అడ్వకేట్స్, ఏలూరు
ఏలూరు, 15-10-2023